@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
# మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
ఆదివారం 6 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

### మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా
# ‘ఏపీ మోడల్’

- 2029లోగా మరో 3 డీఎస్సీలు: మంత్రి లోకేశ్
- పిల్లల జీవితాలను మార్చే శక్తి టీచర్లకే ఉంది
- వారి మానసిక ఎదుగుదలపై దృష్టి సారించాలి
- ప్రవర్తనలో మార్పులను జాగ్రత్తగా గమనించాలి
- ప్రభుత్వ బడులకు హౌస్‌ఫుల్, నో అడ్మిషన్ బోర్డులు ఉండాలి



**అమరావతి**

డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియనివారు తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. విజయవాడలోని ‘ఎ’ కన్వెన్షన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రి నారా లోకేశ్? పాల్గొన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడారు. 2029లోగా మరో 3 డీఎస్సీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఏపీ మోడల్ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని లోకేశ్ చెప్పారు. ‘కాయలున్న చెట్టుకే రాళ్లదెబ్బలు తగులుతాయి. 14 డీఎస్సీలు వేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు. - మిగతా3లో



## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- ‘మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం’
- ‘విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి’
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

### పే-రివిజన్ కమిషన్ నియామకానికీ
# గ్రీన్ సిగ్నల్

- 2 పెండింగ్ డీఏలను విడుదలకు ఓకే..
- ఈహెచ్‌ఎస్ స్ట్రీమ్ లైన్... 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల
- ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే--రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ--వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1--7--2024, 1--1--2025లకు చెందిన రెండు- మిగతా3లో



## ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు


- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



## అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

### పెండింగ్ కేసుల పరిష్కారంపై
# ప్రత్యేక దృష్టి



- ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసుల్లో వేగంగా విచారణ
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలి
- ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలి
- చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం

**అమరావతి**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా కోర్టుల్లో పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సీఎం సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పనిచేయాలని స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్రస్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం,- మిగతా3లో




### ఏపీలో జిల్లా పరిషత్‌ల
# పునర్వ్యవస్థీకరణ

- ఇక 28 జడ్పీలు – ఉత్తర్వులు జారీ
- కొత్త జిల్లాల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్‌ల పునర్వ్యవస్థీకరణ
- ప్రస్తుతం ఉన్న 13 జడ్పీల స్థానంలో 28 కొత్త జడ్పీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు
- మార్కాపురం, పోలవరం జిల్లాలకు సైతం జడ్పీల మంజూరు
- కొత్త జిల్లాల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్‌ల పునర్వ్యవస్థీకరణ

**అమరావతి**

రాష్ట్రంలో పాలనా వికేంద్రీకరణలో భాగంగా పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం జిల్లా ప్రజా పరిషత్‌లను పునర్వ్యవస్థీకరించింది. ప్రస్తుతం ఉన్న 13 జెడ్పీల స్థానంలో, కొత్తగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. 2025 నవంబర్‌లో - మిగతా3లో



## మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

# ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు



సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కీలక మార్పులు చేసింది. దేశంలోని పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ) ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా పీవీ మోహన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. మాణికం ఠాకూర్ తమిళనాడుకు వెళ్లడంతో ఆంధ్రప్రదేశ్ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ పదవి ఖాళీ అయింది. దీంతో ఆ స్థానంలో మోహన్‌ను ఎంపిక చేసింది. మరోవైపు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పంజాబ్ రాష్ట్రానికి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీగా రాజస్థాన్ కాంగ్రెస్ నాయకుడు సచిన్ పైలట్‌ను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చేలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియమించారని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా సుఖ్‌దేవ్ భగత్‌ను ఎంపిక చేశారు. మరికొందరిని ఇటీవల కాలంలో పార్టీ బాధ్యులుగా నియమించినట్లు కాంగ్రెస్ ప్రకటనలో పేర్కొంది. పంజాబ్ రాష్ట్రంలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఇక్కడ కాంగ్రెస్ ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పంజాబ్ శాసనసభ గడువు 2027 మార్చి 16తో ముగియనుండగా, ఆలోపే అంటే వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. దీంతో ముందుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుంజుకునేలా చేసేందుకు, వ్యూహాలు రచించడానికి సీనియర్ నేత సచిన్ పైలట్‌ను ఏఐసీసీ వ్యవహారాల బాధ్యులుగా నియమించింది. ప్రస్తుతం పంజాబ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు ఉద్వాసన ఎదురైంది. ఇప్పుడు సచిన్ పైలట్ పంజాబ్ కాంగ్రెస్ బాధ్యతలు చూసుకోనుండగా, బఘేల్‌ను అసోం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. సచిన్ పైలట్ విషయానికి వస్తే ఈయన పార్టీలో కీలక నాయకుల్లో ఒకరు. గతంలో రాజస్థాన్‌కు ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇంకా రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కూడా ఉన్నారు. వివిధ మంత్రిత్వ శాఖల్లో పనిచేశారు. ప్రస్తుతం పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉంది.

మరోవైపు గుజరాత్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీగా సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సుర్జేవాలాను పార్టీ నియమించింది. గుజరాత్‌లో వచ్చే ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ దాదాపు 30 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. ఇక్కడ తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆయన కృషి చేయాల్సి ఉంటుంది. ఇటీవలే అధికార మార్పిడి జరిగిన కర్ణాటకలోనూ ఏఐసీసీ వ్యవహారాల బాధ్యతలను రణదీప్ సుర్జేవాలా చూసుకోనున్నారు. సిరివెల్ల ప్రసాద్‌ను మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఇక ఇప్పటివరకు పార్టీ జనరల్ సెక్రటరీ/ఇన్‌ఛార్జ్‌లుగా పనిచేసి, బాధ్యతల నుంచి తప్పుకుంటున్న జితేంద్ర సింగ్, రమేశ్ చెన్నితాల, మాణికం ఠాకూర్‌ల సేవలను పార్టీ అభినందిస్తోందని వేణుగోపాల్ అన్నారు. మరోవైపు ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ముకుల్ వాస్నిక్ కొనసాగుతారని ప్రకటనలో కాంగ్రెస్ పేర్కొంది.

### కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లు వీరే

ఆంధ్రప్రదేశ్– పీవీ మోహన్
పంజాబ్– సచిన్ పైలట్
అసోం– భూపేశ్ బఘేల్ (ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి)
మహారాష్ట్ర– సిరివెల్ల ప్రసాద్
గుజరాత్– రణ్‌దీప్ సుర్జేవాలా
ఉత్తర్‌ప్రదేశ్– రాజేంద్ర పాల్ గౌతమ్
హరియాణా– సంజయ్ దత్ (2026 జూన్‌లో నియామకం)
ఒడిశా– లాల్జీ దేశాయ్ (2026 జూన్‌లోనే నియామకం)
తమిళనాడు– గులామ్ అహ్మద్ మీర్ (2026 జులైలో నియామకం)
బంగాల్– ప్రకాశ్ జోషి (2026 జులైలో నియామకం)

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సహా అదే విధంగా ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్ఠానం సంస్థాగతంగా మార్పులు చేస్తున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం సహా పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడం, ఆయా రాష్ట్రాల నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను దూకుడుగా ముందుకు తీసుకెళ్లడం, ఎన్నికల వేళ వ్యూహాల్ని అమలు చేయడం వంటి పలు అంశాలపై పార్టీ ఇన్‌ఛార్జ్‌లు దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన



కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ స్వీయ గణన ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని నారాయణ్ తెలిపారు. 2027 జనవరి 5 నుంచి 9 వరకు దీనికి సంబంధించి రివిజనల్ రౌండ్ నిర్వహిస్తామన్నారు. ఈ రివిజనల్ రౌండ్‌లో సవరణలకు అవకాశం ఉంటుందన్నమాట. ఇక్కడ అవసరమైన మార్పులు లేదా ధ్రువీకరణ ప్రక్రియలు వంటివి నిర్వహించే అవకాశం ఉంటుంది. ఉత్తరాఖండ్‌లో మంచుతో కప్పి ఉండే ప్రాంతాల్లో మాత్రం పైన షెడ్యూల్ ప్రకారం జన గణన ప్రక్రియ ఉండదని నారాయణ్ స్పష్టం చేశారు.

ఈ నోటిఫికేషన్ ప్రకారం ఉత్తరాఖండ్ మంచు ప్రాంతాలు మినహా ఈ నాలుగు రాష్ట్రాల్లో 2027 జనగణనకు (సెన్సస్ 2027) రిఫరెన్స్ డేట్‌గా 2027, జనవరి 5 అర్ధరాత్రి 12 గంటలుగా (00:00 ఎతీం) నిర్ణయించారు. అంటే ఈ తేదీ, సమయాలను ప్రామాణికంగా తీసుకొని ఆ లోపే జనగణన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. మరోవైపు లద్దాఖ్ సహా మంచుతో కప్పి ఉండి రవాణాకు అనుకూలించని జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం, అలాగే మంచుతో కప్పబడి ఉండే హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలకు జనగణనకు రిఫరెన్స్ డేట్‌ను 2026, అక్టోబర్ 1గా నిర్ణయించారు. అంటే ఈ ప్రాంతాల్లో ముందుగానే సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జనగణన నిర్వహించనున్నట్లు గత నెలలో =+× గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్ట్ 17– 31 మధ్యే ఇక్కడ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ జరిగింది. ఈ ప్రాంతాల్లో శీతాకాలంలో పరిస్థితులు అనుకూలించని కారణంగా ముందుకు జరిపారు. ఈ ప్రాంతాల్లోని ప్రత్యేక భౌగోళిక వాతావరణ పరిస్థితుల నేపథ్యంలోనే ఇతర సాధారణ ప్రాంతాలతో కలిపి ఒకేసారి జనాభా లెక్కలు నిర్వహించడం కష్టం కావడంతో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వం గతంలో 2025 జూన్ నెలలో విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం– పైన చెప్పిన మంచుతో కప్పబడి ఉండే ప్రాంతాలకు మినహాయించి దేశంలోని మిగతా అన్ని ప్రాంతాలకు 2027 మార్చి 1 ని రిఫరెన్స్ డేట్‌గా నిర్ణయించింది. ఇక గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల శాసనసభల గడువు 2027 మే నాటికి ముగుస్తుంది. అంటే ఆలోపే ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది. తీరా ఎన్నికల వేళ జనగణన నిర్వహిస్తే పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల్ని మోహరించడం కష్టమని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఈ రాష్ట్రాల్లో సెన్సస్ ప్రక్రియను ముందుకు జరిపారు. ఇవి కాకుండా దేశంలోని మిగతా రాష్ట్రాల్లో జనాభా గణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జనగణన ప్రక్రియలో కుటుంబంలోని వ్యక్తులకు సంబంధించిన వివరాలు సహా పలు సామాజిక, ఆర్థిక వివరాల్ని అధికారులు సేకరిస్తారు.

### కొవిడ్ వ్యాప్తి కారణంగా వాయిదా

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎనిమిదో సారి జనగణన నిర్వహిస్తుండగా, ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుంది. ఫస్ట్ ఫేజ్‌లో ఇళ్ల జాబితా, గణన ఉంటుంది. రెండో దశలో జనాభా లెక్కల్ని సేకరిస్తారు. ప్రస్తుత 2027 జనగణన ప్రక్రియ 2021లోనే జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్–19 వ్యాప్తి కారణంగా ఇది వాయిదాపడింది. ఈ సెన్సస్ ప్రక్రియ నిర్వహణ కోసం కేంద్రం భారీగా ఖర్చు చేస్తోంది. ఏకంగా రూ. 11,718 కోట్ల విడుదలకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

# మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రస్తుతం విశ్వసనీయత సంక్షోభం మీడియా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారిందని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ క్రెడిబిలిటీ తగ్గుతున్నప్పటికీ, మీడియా రంగంలోనే ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఐఐఎం నాగ్‌పూర్ మీడియా కాన్‌క్లేవ్ 2026లో 'మీడియా, లీడర్‌షిప్ అండ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్' అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్ ఇన్ చీఫ్ విజయ్ జోషి, బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ ఏకే భట్టాచార్య, బ్లిట్జ్ ఇండియా మీడియా గ్రూప్ ఛైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ దీపక్ ద్వివేది తదితరులు హాజరయ్యారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గడ్కరీ అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి మార్పు రావాలంటే దాని కీలక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలోని నాలుగు స్తంభాలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా తమ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం పురోగతికి, అభివృద్ధికి స్వతంత్ర, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో పాటు స్వతంత్ర మీడియా కూడా అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

### రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే



ప్రజాస్వామ్యానికి రాజకీయాలు, రాజకీయ పార్టీలు అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటం సహజమేనని గడ్కరీ చెప్పారు. 'ఒక వ్యక్తి లేదా పార్టీ తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సామాజిక, ఆర్థిక, విద్య సహా పలు అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమే. ప్రజలకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండటంతో పాటు వాటి పట్ల నిబద్ధత కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం' అని గడ్కరీ స్పష్టం చేశారు.

### మీడియా క్రెడిబిలిటీనే బాగా పడిపోయింది

21వ శతాబ్దంలో ఏ రంగానికైనా విశ్వసనీయత, మంచి పేరు (గుడ్‌విల్), నిజాయతీనే అతిపెద్ద పెట్టుబడులు అని గడ్కరీ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క్రెడిబిలిటీ కొంత తగ్గిందని, కానీ మీడియాలో మాత్రం విశ్వసనీయత చాలా ఎక్కువగా పడిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇక్కడ అన్ని మీడియా సంస్థలు తమ విశ్వసనీయత కోల్పోయాయని తాను చెప్పట్లేదని స్పష్టం చేశారు. మీడియా తన విశ్వసనీయతను తిరిగి ఎలా సాధించాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు. గతంలో కొన్ని పత్రికలు సహా మీడియా సంస్థలు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తామే నిర్ణయించగలమన్న స్థాయిలో మాట్లాడేవని గడ్కరీ తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా రాకతో పరిస్థితి పూర్తిగా మారి పోయిందని అన్నారు. మీడియాతో పాటు రాజకీయాల్లో కూడా విశ్వసనీయత సంక్షోభం ఉందని పేర్కొన్న గడ్కరీ, అన్ని రంగా ల్లోనూ సమస్య ఉన్నప్పటికీ మీడియా రంగంలో క్రెడిబిలిటీ సంక్షోభమే అతిపెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. అందుకే దీనిని తిరిగి తెచ్చుకునేందుకు జర్నలిస్టులు ప్రజలు, సమాజం, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయాలని గడ్కరీ సూచించారు. జర్నలిజంలో నాణ్యతతో పాటు వృత్తి విలువలను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తమ విశ్వసనీయతను కాపాడుకుంటూ, వృత్తి ప్రాథమిక విలువలను గౌరవించే మీడియా సంస్థలు, జర్నలిస్టులే నిలదొక్కుకుంటారని గడ్కరీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సామాజిక న్యాయం, జాతీయ ప్రయోజనాలను కాపాడటం, ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడం వంటి అంశాలపై మీడియా దృష్టి పెట్టాలని సూచించారు. ఇవన్నీ భారత్‌ను విశ్వగురుగా ఎదిగేందుకు దోహదపడతాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయ మెట్రి– దేశ అభివృద్ధిలో నేటి యువత కీలక పాత్ర పోషించనుందని అన్నారు.

## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, అధిక స్క్రీన్ టైమ్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పిల్లలను కేవలం చదువులోనే కాకుండా వారి ప్రవర్తన, రోజువారీ జీవితం, ఆసక్తులు, అలవాట్ల పరంగా కూడా గమనించాలని చెప్పారు. క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లల భవిష్యత్తు, విద్యా విధానం, డ్రగ్స్, స్క్రీన్ టైమ్ వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను శనివారం విడుదల చేశారు. "ఉపాధ్యాయులు పుస్తకాలు, సిలబస్‌కే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లో భాగం కావాలి. పిల్లల్లో సహజంగా ఉండే ఆసక్తి, తెలుసుకోవాలనే కుతూహలాన్ని గుర్తించి దాన్ని సరైన దిశలో మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పిల్లల బాల్యాన్ని కోల్పోకుండా చూడటం ఉపాధ్యాయులు చేయగలిగే అతిపెద్ద సేవ. తరగతి గదిలో పాఠాలను మరింత ఆసక్తికరంగా మార్చేందుకు సృజనాత్మక పద్ధతులను అనుసరించాలి. విద్యార్థుల అకడమిక్ పనితీరును మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపిస్తున్నాయా? వారి రోజువారీ జీవితం ఎలా ఉంది? అనే విషయాలను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలి. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యుల పర్యవేక్షణ కూడా ఉండేది. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగింది."

### డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో మాదకద్రవ్యాల సమస్యను గుర్తించడం కష్టంగా మారుతోందని మోదీ అన్నారు. ఎవరు ఎవరికి ఏం ఇస్తున్నారో తెలుసుకోవడం కూడా కష్టమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులే డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. అదే సమయంలో ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఆకస్మిక మార్పులు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిశితంగా పరిశీలించాలని చెప్పారు.

### 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'

విద్యార్థుల్లో అధిక స్క్రీన్ టైమ్ మరో ప్రధాన సమస్యగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. పిల్లలు రోజులో ఎంతసేపు మొబైల్, ఇతర స్క్రీన్లను చూస్తున్నారు? రాత్రివేళల్లోనూ ఫోన్లు ఉపయోగిస్తున్నారా? అనే విషయాలను తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించాలని సూచించారు. స్క్రీన్ టైమ్‌ను తగ్గించేందుకు కేవలం ఆంక్షలు విధించడం కంటే పిల్లల్లో క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా సహజంగానే మొబైల్ వినియోగాన్ని తగ్గించవచ్చని మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్?ఈపీ)ను ప్రస్తావించిన ప్రధాని పిల్లలను తరగతి గదికే పరిమితం చేయకూడదని అన్నారు. నిజ జీవిత నైపుణ్యాలు, వివిధ రకాల పనులు, సమాజంతో వారికి పరిచయం కల్పించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాల్లోని విషయాలకు పరిమితం కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునేలా ఉండాలని పేర్కొన్నారు.

### మహిళల్లో క్యాన్సర్ అవగాహనపై ప్రశంస

తన పరిసర ప్రాంతాల్లో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న ఓ ఉపాధ్యాయురాలి ప్రయత్నాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో తాను రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్ కోసం ముందుకు వస్తున్నారని, ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా నమోదైనట్లు మోదీ తెలిపారు.

### 82 మంది ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలు

ఈ ఏడాది జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు మొత్తం 82 మంది ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఎంపికయ్యారు. ఇందులో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం నుంచి 48 మంది, ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్?ల నుంచి 21 మంది, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖకు చెందిన 13 మంది స్కిల్ ట్రైనర్లు ఉన్నారు.

## సెప్టెంబర్ 9వ తేదీ లోపు ఇరాన్‌పై దాడి

**న్యూఢిల్లీ :** ఇరాన్‌పై పునఃప్రారంభించిన సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. అయితే, అవసరమైతే అమెరికా మళ్లీ దాడి చేయవచ్చని ఆయన హెచ్చరిక కూడా జారీ చేశారు. ఈ రెండు అంశాలు ఒక అతిపెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి:ఇరాన్ జాతకం, వార్షిక అంచనాలు, రాబోయే ఆరు రోజుల పంచాంగాన్ని పరిశీలిస్తే, ప్రమాదం ఇంకా తొలగిపోలేదు. సెప్టెంబర్ 6, 8 తేదీలు ముఖ్యంగా ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అయితే, దీనిని దాడి కచ్చితంగా జరుగుతుందని చెప్పే అంచనాగా పరిగణించలేము. ఈ తేదీలలో జరిగే ఏ సైనిక చర్య అయినా, ప్రతీకార దాడి అయినా, నౌకకు సంబంధించిన సంఘటన అయినా, లేదా సాంకేతిక వైఫల్యం అయినా ఉద్రిక్తతలను పెంచవచ్చు.ఇరాన్‌పై అమెరికా చేపట్టిన కొత్త సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని సెప్టెంబర్ 2న ట్రంప్ అన్నారు. హోర్ముజ్ సమీపంలో అమెరికా సైన్యం ఇరాన్ రాడార్, క్షిపణి వ్యవస్థలు, సముద్ర మైన్లు అమర్చే పరికరాలను ధ్వంసం చేసిందని ఆయన పేర్కొన్నారు.అమెరికా ఎప్పుడైనా మరో దాడిని ప్రారంభించవచ్చని ట్రంప్ కూడా పేర్కొన్నారు. దీని అర్థం, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. మరో దాడి జరుగుతుందా లేదా అనేది ఇరాన్ ప్రతిస్పందన ,హోర్ముజ్‌లోని పరిస్థితిపై ఆధారపడి ఉంటుందిఅమెరికా జరిపిన తాజా దాడులతో ఇరాన్ జోర్డాన్, బహ్రెయిన్, కువైట్, ఇరాక్‌లలోని అమెరికా స్థావరాలు, ప్రయోజనాల వైపు క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. ఈ దాడులలో పలువురిని గగనతలంలోనే అడ్డుకున్నట్లు ఆ దేశం ప్రకటించింది. అమెరికా దాడుల్లో 18 మంది మరణించారని, 108 మంది గాయపడ్డారని ఇరాన్ పేర్కొంది. హోర్ముజ్ సమీపంలో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగిందని ఇరాన్ మీడియా నివేదించింది. పౌర మృతిపై వచ్చిన నివేదికలపై దర్యాప్తు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఈ సంఘటన పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ తన ప్రతీకార చర్యలను తీవ్రతరం చేస్తే, అమెరికా దీనిని ఒక కొత్త దాడికి ఆధారంగా ఉపయోగించుకోవచ్చు. మరోవైపు, ఇరాన్ మౌనం దాని సొంత దేశంలోనే బలహీనతగా భావించబడవచ్చు.సెప్టెంబర్ 6వ తేదీ ఆకస్మిక సైనిక లేదా సాంకేతిక సంఘటనకు అత్యంత అవకాశం ఉన్న రోజు. సెప్టెంబర్ 8వ తేదీ ప్రత్యర్థి పక్షం ద్వారా మరో ప్రధాన చర్య లేదా ఎదురుదాడికి వేదిక కావచ్చు.సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని ట్రంప్ చెబుతున్నప్పటికీ, సెప్టెంబర్ 9వ తేదీకి ముందే యుద్ధం మరో మలుపు తిరగవచ్చు. ఆ తర్వాత కాల్పులు పూర్తిగా ఆగిపోయే అవకాశం లేదు. కానీ, చర్చల కోసం యుద్ధం తిరిగి ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఖచ్చితంగా పెరుగుతుంది

## ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై జేపీసీ.

**న్యూఢిల్లీ :** విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు, 2026 పై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. బిహార్ బీజేపీ ఎంపీ, లోక్‌సభలో బీజేపీ చీఫ్ విప్ డాక్టర్ సంజయ్ జైస్వాల్ ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో కూడిన జాయింట్ కమిటీ, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, పలు అంశాలను పరిశీలించనుంది. ఈఅఖీం జాయింట్ పార్లమెంటరీ కమిటీలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు ఉన్నారు. బీజేపీ నుంచి డాక్టర్ సంజయ్ జైస్వాల్, భర్తృహరి మహతాబ్, తేజస్వి సూర్య, కమలేష్ జంగ్డే, ముఖేష్ కుమార్ చంద్రకాంత్ దలాల్, డాక్టర్ నిషికాంత్ దూబే, విష్ణు దయాళ్ రామ్, అనంత్ నాయక్, అరవింద్ ధర్మపురి సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ తరపున ఆంటో ఆంటోనీ, కెప్టెన్ విరియాటో ఫెర్నాండెజ్, మహ్మద్ హమ్దుల్లా సయీద్, కాళీ చరణ్ ముండా ఉన్నారు. ఈ ప్యానెల్‌లోని ఇతర లోక్‌సభ ఎంపీలలో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన జియా–ఉర్–రెహమాన్, టీఎంసీకి చెందిన కళ్యాణ్ బెనర్జీ, డీఎంకేకు చెందిన ఎ. రాజా, టీడీపీకి చెందిన లావు శ్రీ కృష్ణ దేవరాయలు, శివసేనకు చెందిన నరేష్ గణపత్ మస్కే, జేడీ(యూ)కి చెందిన కౌశలేంద్ర కుమార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ–శరద్చంద్ర పవార్, ఎన్‌సీపీ–ఎస్పీకి చెందిన సుప్రియా సూలే, ఐయూఎంఎల్‌కు చెందిన ఈటీ మహమ్మద్ బషీర్ ఉన్నారు. జాయింట్ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సి. సదానందన్ మాస్టర్, హర్షవర్ధన్ ష్రింగ్లా, ఉజ్వల్ దేవ్‌రావ్ నికమ్, డాక్టర్ అల్కా గుర్జార్, సత్ పాల్ శర్మ, ప్రఫుల్ పటేల్, సంజయ్ కుమార్ ఝా, క్రిస్టోఫర్ మాణికం, డాక్టర్ మేనకా గురుస్వామి, పి. విల్సన్ ఉన్నారు.

# ఏపీ నిట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గురువుల మార్గదర్శకత్వంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్**

**ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని తెలిపారు. గురువుల బోధన, మార్గదర్శకత్వం, విలువలతో కూడిన విద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యసాధనకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని చెప్పారు. సమాజ అభివృద్ధికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, మంచి విలువలు కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గురువుల వద్ద గురుభక్తితో విద్యను అభ్యసించి, దేశాభివృద్ధికి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. భారత దేశానికి తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా విశేష సేవలందించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గురువుల సేవలను



స్మరించుకోవడంతో పాటు వారి విలువలను విద్యార్థులు ఆచరించాలని సూచించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్, ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శీనివాసన్, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ నిషా అమర్నాథ్ జొన్నియా, డాక్టర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లోవాహనాలక్రమబద్ధీకరణ

**వ్యాన్స్, ఆటో డ్రైవర్లకు, యజమానులకు ఎస్ఐ శివాజీ తర్ఫీదు.**

**కోరుకొండ సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రం జాతీయ రహదారికి కానుకొనిఉన్న కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణికులు ఎదుర్కొంటున్నఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వ్యాన్లు, ఆటోలు ఇష్టానుసారంగా నిలిపివేయడం,రాకపోకలకు ఆటంకం కలిగించడం వంటి సమస్యలపై డ్రైవర్లకు కోరుకొండ నూతన సబ్ ఇన్స్పెక్టర్ శివాజీ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శివాజీ మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధానంగా ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ప్రాంతమని, అక్కడ వాహనాలను అడ్డదిడ్డంగా



నిలిపివేయడం వల్ల ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్రఇబ్బందులుపడుతున్నారని తెలిపారు.బస్సులు బస్టాండ్ లోకివచ్చి వెళ్లే సమయంలో వాహనాలు అడ్డుగా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు.ఆటోలు, వ్యాన్ల డ్రైవర్లు తమ వాహనాలను క్రమపద్ధతిలో నిలిపి, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. రోడ్డు మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం



కలిగించే విధంగా వాహనాలను నిలిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ శివాజీ కోరారు.ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు తీసుకున్న చర్యలపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రంగా, సిబ్బంది ఉన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే,గురువు జీవితం ఇస్తాడు: ఎంపీపీ వెంకటలక్ష్మి

**పెంటపాడు సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** ఒక మనిషికి తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువు తాను నేర్పించే విద్యతో అతనికి జీవితాన్ని ప్రసాదిస్తాడని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మీ కృష్ణ ప్రసాద్ అన్నారు.శనివారం పెంటపాడు మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీపీ వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్, ఎంఈఓ-2 టీవీ రామకృష్ణ ల గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఒకనాటి గురువు,మాజీ రాష్ట్రపతి,గొప్ప తత్వవేత్త సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి నాడు గురుపూజోత్సవం జరిపించబడుతుందన్నారు. ఒక మనిషి అభివృద్ధి, ఎదుగుదల లో ఉపాధ్యాయులు మాత్రమే కీలకపాత్ర పోషిస్తున్నారు అన్నారు. సామాన్య వ్యక్తిని సైతం గొప్పవానిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిస్వార్థంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. జీవితంలో తల్లిదండ్రులు, గురువులకు మాత్రమే దైవంగా పూజించే పాదాభివందనం చేస్తామన్నారు. తమ పిల్లలతో పాటు తల్లిదండ్రుల వలే విద్యార్థులను భావించి వారి అభ్యున్నతికి గురువుల కృషి అజరామరం అని కొనియాడారు. ఎంఈఓ టీవీ రామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగం ఉపాధ్యాయులు ఎక్కడైతే గౌరవించబడతారో ఆ ప్రాంతం, వారిని గౌరవించిన వ్యక్తులు సుభిక్షంగా, సంతోషంగా ఉంటారన్నారు. కేవలం పాఠాలు చెప్పడమే కాదు, విద్యార్థి లోని నైపుణ్యాన్ని గుర్తించి, ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దే శిల్పి గురువు అన్నారు. తాను వచ్చే గురుపూజోత్సవం నాటికి పదవీ విరమణ కాబోతున్నారని ఆ క్రమంలోనే ఎంపీపీ దంపతులతో కలిసి గురువులను



పూజించాలనే ఉద్దేశంతో ఉత్తమ గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం తనకు ఆనందదాయకంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి ఉప్పులూరి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, ఇంచార్జ్ ఎంపీడీవో ముప్పిడి వెంకటేశు,తహసీల్దార్ వై రవికుమార్,ఎంఈఓ-1 ఎం.శ్రీనివాస్, కూటమి నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న,దాసరి సతీష్, కొవ్వూరి లక్ష్మణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**నెల్లూరు జిల్లా సిటీ సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** డిఎస్ఆర్,ఆర్ఎస్ఆర్ హైస్కూల్స్ లో నిర్వహించిన గురుపూజోత్సవంలో పాల్గొన్న మంత్రి నారాయణ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్. ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించిన మంత్రి,ఎంపీ..మంత్రి,ఎంపీ లకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు.
డిఎస్ ఆర్ స్కూల్ ని అద్భుతంగా తీర్చిదిద్దారు నారాయణ సార్ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శనీయులు ఆయన జన్మదినం నాడు ప్రతీ ఏటా గురుపూజోత్సవం నిర్వహించుకొంటున్నాము.
ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీయాలి.విద్యావ్యవస్థలో యువనేత లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు.
అందుకు అనుగుణంగా డిఎస్సార్,ఆర్ఎస్సార్ స్కూల్స్ ని



అన్ని హంగులతో సిద్ధం చేశాము . సిటీలోని అన్ని హైస్కూల్స్ ని ఆధునీకరిస్తున్నాము. నాణ్యమైన విద్యను అందించాలన్నదే మా ప్రయత్నం.పేదవిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత.కమిషనర్ నందన్,డిఈఓ బాలాజీ రావు ,ఎంఈఓ



తిరుపాల్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పీటిసి విజేతారెడ్డి,కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు,స్థానిక నేతలు అన్నంగి ప్రసాద్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో జిల్లా పరిషత్‌ల పునర్వ్యవస్థీకరణ

-మొదటిపేజీ తరువాయి

కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం జిల్లాలతో కలుపుకొని మొత్తం 28 జిల్లాలకు 28 జెడ్పీలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలోని 660 మండల ప్రజా పరిషత్‌లను ఆయా జిల్లాల పరిధిలోని జెడ్పీల కిందకు తీసుకొస?తూ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**కొత్తగా 30 కీలక పోస్టులు సృష్టి**

ఉమ్మడి 13 జిల్లాల ప్రాతిపదికన ఏర్పాటైన ప్రస్తుత జెడ్పీల పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది సెప్టెంబర్ 24తో ముగుస్తుంది. ఆ గడువు ముగిసిన తర్వాతే ఈ 28 కొత్త జెడ్పీల ఏర్పాటు అమల్లోకి వస్తుంది. ప్రతి జెడ్పీకి ఒక అడ్మినిస్ట్రేటివ్ అధిపతి ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కొత్తగా 30 పోస్టులను సృష్టించింది. ఇందులో 15 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులు, మరో 15 డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి. వీరి వేతన స్కేలును




కూడా నిర్ణయించింది. సీఈవో పోస్టులకు రూ.80,910 -- రూ.1,66,680 వేతన స్కేలును, డిప్యూటీ సీఈవో పోస్టులకు రూ.65,360 -- రూ.1,54,980 వేతన స్కేలును ఖరారు చేస్తూ ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది.

**జెడ్పీ పరిధిలో మార్పులు చేసుకునే వెసులుబాటు**

ప్రస్తుతం 13 జెడ్పీల్లో ఉన్న మినిస్టీరియల్, ఇతర సహాయక సిబ్బందిని ఆయా జిల్లాల్లోని మండలాల సంఖ్య, పని భారం ఆధారంగా కొత్తగా ఏర్పడే 28 జెడ్పీలకు హేతుబద్ధీకరించి కేటాయిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 660 మండల ప్రజా పరిషత్తులు కొత్త జిల్లాల భౌగోళిక సరిహద్దుల ప్రకారం సంబంధిత జెడ్పీ పరిధిలో పని చేస్తాయి. ఇందుకు సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియను పంచాయతీరాజ్ కమిషనర్ పూర్తి చేయాల్సి ఉంటుంది. మున్ముందు భవిష్యత్తులో ఏదైనా మండలం పునర్వ్యవస్థీకరణ జరిగితే, దానికి అనుగుణంగా జెడ్పీ పరిధిలోనూ మార్పులు చేసుకునే వెసులుబాటు కల్పించారు. కొత్త జిల్లా ప్రజా పరిషత్‌ల ఏర్పాటు, పాలనాపరమైన బదిలీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేలా జిల్లా కలెక్టర్లు, ప్రస్తుత జెడ్పీ సీఈవోలు, ఎంపీపీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని

## మార్గదర్శి చిట్‌ఫండ్స్ నూతన శాఖ ప్రారంభం



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెంలో మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన శాఖ ఘనంగా ప్రారంభమైంది.పట్టణంలోని శ్రీ స్క్వేర్ మాల్, విజేత సూపర్ మార్కెట్ పైన, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన ఈ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శాఖను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి (ఎన్డీఏ) నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంస్థ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. నూతన శాఖ విజయవంతంగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెంటపాడు బేసిక్ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**పెంటపాడు సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం ఉపాధ్యాయుల కాళ్లకు మొక్కి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయిని పద్మలత, సి ఆర్ పి చిట్టెమ్మ,ఆయాలు రాధ, సత్యవతి,అటెండర్ పవన్ లను ఘనంగా సత్కరించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ఆదర్శంగా చేసుకుని విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని ప్రముఖులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కళింగ లక్ష్మణరావు,వైస్ చైర్మన్ సురగాల రాంబాబు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొన్న - జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి




**పి .గన్నవరం సెప్టెంబర్ 05( మీ వార్త విలేఖరి రవి).** నాగులంక డోర్ టు డోర్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి పాల్గొని ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మోకా ఆనంద్ సాగర్, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు డొక్కా నాద్ బాబు,వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్నకోనసీమ జిల్లా ఉప అధ్యక్షులు మొల్లేటి శ్రీను గారు,పి. గన్నవరం మండల అధ్యక్షురాలు ప్రత్తిపాటి ఉమామహేశ్వరీ, సంసాని పెద్దిరాజు, నాటక అకాడమీ డైరెక్టర్ చెల్లుబోయిన గంగాదేవి, ఖఎఖ డైరెక్టర్ నూకల విశ్వేశ్వరరావు, గ్రామ శాఖ పితాని ఏడుకొండలు, మాజీ సర్పంచ్ అరదాని ఏడుకొండలు, ఆరుమిల్లి రాంబాబు, చుట్టుగుల్ల కిషోర్ పి. గన్నవరం మండలం ఐ టీడీపీ అధ్యక్షులు దారా ప్రసాద్.

## పే-రివిజన్ కమిషన్ నియామకానికి గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...” మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర

# తరకటూరులో ఘనంగా విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్



**గూడూరు సెప్టెంబర్ 5(మీ వార్త ప్రతినిధి)** ధర్మ పరిరక్షణ -- హిందూ సమాజ సంఘటనం -- గోసంరక్షణ -- సామాజిక సమరసతకు పునఃసంకల్పం తరకటూరు, సెప్టెంబర్ 5 న విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్ సందర్భంగా తరకతూరు గ్రామంలో సెప్టెంబర్ 5వ తేదీ ఉదయం 11 గంటలకు కమ్మెల పోతురాజు గోశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, ధార్మిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని స్థాపన దివస్ సందర్భంగా ధర్మ పరిరక్షణ, హిందూ సమాజ సంఘటనం, గోసంరక్షణ, సామాజిక సమరసత మరియు దేశభక్తి కోసం పునఃసంకల్పం చేశారు.విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ధర్మం పట్ల విశ్వాసంతో పాటు సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల కర్తవ్య భావన ప్రతి ఒక్కరిలో మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జీవన విధానానికి ధర్మం మూలాధారమని, ధర్మ పరిరక్షణ అనేది కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పరిమితం కాకుండా కుటుంబ విలువల పరిరక్షణ, సంస్కృతి పరిరక్షణ, సమాజ సేవ, సద్భావన మరియు దేశ సేవతో ముడిపడి ఉందని ఈ సందర్భంగా వివరించారు.విశ్వ హిందూ పరిషత్ స్థాపన వెనుక ఉన్న ఆశయాలను గుర్తుచేసుకుంటూ, హిందూ సమాజంలోని అన్ని వర్గాలను ఒకే కుటుంబంగా భావించి పరస్పర ఆత్మీయత, సహకారం మరియు ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో నాయకులు వివరించారు. "హిందవః సోదరాః సర్వే" అనే భావనతో కుల, ప్రాంత, ఆర్థిక మరియు ఇతర భేదాలకు అతీతంగా ప్రతి హిందువు మరొక హిందువుకు అండగా నిలవాలని, సమాజంలో పరస్పర విశ్వాసం, సోదరభావం మరియు సమరసతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. సంఘటితమైన సమాజమే తన ధర్మం, సంస్కృతి మరియు సంప్రదాయాలను సమర్థవంతంగా పరిరక్షించగలదని పేర్కొన్నారు.కమ్మెల పోతురాజు గోశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా గోసేవ మరియు గోసంరక్షణకు ఉన్న ప్రాధాన్యతను కూడా చాటిచెప్పారు. భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానాన్ని గుర్తుచేస్తూ, గోశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. గోసేవ ద్వారా కరుణ, సేవాభావం, బాధ్యత మరియు జీవజాలం పట్ల గౌరవం వంటి విలువలను సమాజంలో పెంపొందించవచ్చని పేర్కొన్నారు.భారతీయ జీవన విధానంలో దేశభక్తి--దైవభక్తి సమన్వయం ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో వివరించారు. ధర్మం పట్ల విశ్వాసంతో పాటు దేశం పట్ల కర్తవ్యబద్ధతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ముఖ్యంగా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం మరియు భారతీయ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.అదేవిధంగా, హిందూ సమాజంలోని ప్రతి వర్గం మధ్య పరస్పర గౌరవం, ఆత్మీయత మరియు సామాజిక సమరసత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి అండగా నిలిచి సమాజ శ్రేయస్సు కోసం సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా సంకల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ తనికెళ్ల సత్య రవికుమార్, డా. ధన్వంతరి ఆచారి, శ్రీ పీవీఎస్ నాయుడు, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ వర్రే రాజశేఖర్, శ్రీ టీటీడీ ప్రసాద్, శ్రీ పోతురాజు, శ్రీ కోడె వెంకటేశ్వరరావు, శ్రీమతి వసుంధర, శ్రీమతి శైలత, శ్రీ శంకరరావు, శ్రీ మహంకాళి శర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ, తరకతూరులో విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో మరియు సమష్టి భాగస్వామ్యంతో విజయవంతం చేసిన కమ్మెల పోతురాజు గోశాల నిర్వాహకులు, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు, ధార్మిక ప్రముఖులు, గ్రామ పెద్దలు, మహిళా కార్యకర్తలు మరియు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. స్థాపన దివస్ సందర్భంగా ధర్మ పరిరక్షణ, హిందూ సమాజ సంఘటనం, గోసంరక్షణ మరియు సామాజిక సమరసత వంటి ఆశయాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.విశ్వ హిందూ పరిషత్ స్థాపన దివస్ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం "ధర్మం కోసం సంఘటితం కావాలి -- సమాజం కోసం సేవ చేయాలి -- గోమాతను రక్షించాలి -- దేశం కోసం కృషి చేయాలి" అనే సందేశాన్ని అందిస్తూ విజయవంతంగా ముగిసింది.

# ఈడేపల్లి శక్తి గుడి దేవాలయంలో అన్న ప్రసాద వితరణలో

## శ్రీ కొల్లు పునీత్



**మచిలీపట్నం సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం ఈడేపల్లి శక్తి గుడి దేవాలయంలో శ్రావణమాస ముగింపు సందర్భంగా ఈరోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర తనయుడు శ్రీ కొల్లు పునీత్ విచ్చేశారు. ఆలయ ప్రతినిధి శ్రీ విన్నకోట నరసింహారావు ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగా న్నకోటనరసింహారావు ,జోగి రామకృష్ణ,ఆళ్ల శివ, గడ్డంరాజు మాట్లాడుతూ శ్రావణమాసం మొదలుకుని చివరి రోజు వరకు శక్తి గుడి దేవాలయంలో విశిష్ట పూజలు నిర్వహించి ఈరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అమ్మవారు శాంతి చెందటానికి ముత్తైదువులు, సుహాసినిలచే,108 బిందెల పసుపు జలాలతో అమ్మవారినిఅభిషేకిస్తామని పేర్కొన్నారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో విన్నకోట నరసింహారావు, జోగిరామకృష్ణ, ఆళ్లశివ, గడ్డంరాజు, విన్నకోట పెద్దోడు,వేముల బుజ్జి, దేవనూరి వీరబాబు సూదగాని అచ్యుత్,దుర్గ పుర ప్రముఖులు దేవాలయ కమిటీ ప్రతినిధులు దేవాలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విషయం: ఏ పనికైనా ఏడాదే టార్గెట్.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఎంపీ లాడ్స్ పనులు వేగవంతం చేయండి.**

**ఏ పనైనా మంజూరు చేసిన ఏడాది లోపు పూర్తికావాలి.**

**బీసీ హాస్టల్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు తయారు చేయండి.**

**సమీక్షా సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**ఏలూరు, సెప్టెంబర్ 05:** ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన పనులు, వాటి పురోగతిపై శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో అధికారులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత రెండేళ్లలో మంజూరు చేసిన పనులలో కొన్ని ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై ఈ సందర్భంగా ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ లాడ్స్ నిధులపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోట్ ను ప్రస్తావించిన ఎంపీ, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు తాను ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ అనుమతులు ఇస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ డేటాలో తక్కువగా చూపిస్తున్న విషయం పై ఆరా తీశారు. పనులు పూర్తిచేసినప్పటికీ కొన్ని పనులను ఆన్లైన్ లో సబ్మిట్ చేయకపోవడం వల్ల డేటాలో తక్కువగా చూపిస్తోందని అధికారులు ఎంపీకి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు ఇచ్చిన ఆర్వో వాటర్ ప్లాంట్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దెందులూరు అప్పన్న వీడు లో ప్రతిపాదించిన మల్టీపర్పస్ హాల్, వాషర్ మెన్ హాల్, ద్వారకాతిరుమల మల్టీపర్పస్ హాల్, టీ నర్సాపురం ఎస్సీ మల్టీపర్పస్ హాల్ పనుల పురోగతిపై ఎంపీ ప్రశ్నించగా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి వీటి పనులు పూర్తవుతాయని అధికారులు సమాధానం ఇచ్చారు. ఏలూరు నగరంలోని శిథిలావస్థకు చేరిన లైబ్రరీ బిల్డింగ్ స్థానంలో కొత్తగా బిల్డింగ్ నిర్మాణం, ఇతర సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదన తయారు చేయాలని, అదేవిధంగా బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే వాటికి కేటాయింపులు చేస్తానని ఎంపీ చెప్పారు. నిధులు సరిపోకపోతే అవసరమైతే రాజ్యసభ సభ్యుల నుంచి కొన్ని నిధులను, సిఎస్ఆర్ నిధులను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని, అయితే మంజూరు చేసిన ఏడాదిలోపు పనులు పూర్తిచేసేందుకు విధిగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీ ఆదేశించారు.



# దివ్యాంగుల పిల్లలను ప్రేమతో ఆదరిద్దాం : ఏపీసీ పి. శ్యాంసుందర్



**పెంటపాడు సెప్టెంబర్ 3 (మీ వార్త ప్రతినిధి,)** పెంటపాడు భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రాన్ని పశ్చిమ గోదావరి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి. శ్యాంసుందర్ సందర్శించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆటిజం సెంటర్ పురోగతిని, అక్కడి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. అనంతరం దివ్యాంగుల చిన్నారులతో కొంత సమయం గడిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల పిల్లలు కల్మషం లేని చిన్నారులని, సమాజంలో ప్రతి ఒక్కరూ వారిని ప్రేమతో ఆదరించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రశస్త యాప్ ద్వారా తరగతి గదిలోనే ఉపాధ్యాయులు పిల్లల్లోని లోపాలను స్క్రీనింగ్ ద్వారా గుర్తించవచ్చని, గుర్తించిన పిల్లలకు ప్రత్యేక ఉపకరణాలు, టీచింగ్ మెటీరియల్ అందించి, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సమగ్ర శిక్ష పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందని, తల్లిదండ్రులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని పిల్లల జీవితాల్లో వెలుగు నింపాలని సూచించారు.సమగ్ర శిక్ష అందిస్తున్న సదుపాయాలకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు సునిత, జయలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టీచర్స్ డే నాడే ఉపాధ్యాయుల కళ్ళల్లో కన్నీరు

**పెంటపాడు ఎంఈఓ-1 శ్రీనివాస్ తీరుపై తీవ్ర విమర్శలు**

**వైఎస్ఆర్ టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. రమేష్ బాబు**



**పెంటపాడు, సెప్టెంబర్ 4 (మీ వార్త ప్రతినిధి)** ఒకవైపు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డులు అందుకునే ఆనందంలో ఉంటే, మరోవైపు పెంటపాడు మండలంలో ఉపాధ్యాయులు జీతాలు లేక కన్నీరు పెడుతున్నారని, దీనంతటికీ మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ-1 ఎం. శ్రీనివాస్ నిర్లక్ష్య వైఖరే కారణమని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రమేష్ బాబు తీవ్రంగా ఆరోపించారు. ప్రతి నెల 15వ తేదీ నుండి 25వ తేదీలోపు ఉపాధ్యాయుల జీతాల బిల్లులను ఎంఈఓ చేసి రాష్ట్ర సిఎఫ్ఎంఎస్ కార్యాలయానికి పంపితే, 1వ తేదీన జీతాలు విడుదల అవుతాయని,అయితే ఎంఈఓ-1 శ్రీనివాస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి బిల్లులు సకాలంలో పంపకపోవడం వల్ల ఈ నెల ఉపాధ్యాయులు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. 1వ తేదీ వచ్చిందంటే ఇంటి లోన్లు, బ్యాంకు ఈఎంఐ లు, పిల్లల ఫీజులు కట్టాల్సిందేనని,జీతం రాకపోవడంతో ఉపాధ్యాయ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాయని వాపోయారు. వెంటనే పెండింగ్ బిల్లులను పూర్తి చేసి విద్యాశాఖకు పంపి ఉపాధ్యాయ కుటుంబాల్లో వెలుగు నింపాలని రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అరాచకాలన్నింటినీ స్థానిక ఎమ్మెల్యే, డీఈవో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# భాష్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**సామర్లకోట సెప్టెంబర్ 5న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** మనలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం అనేటువంటి జ్యోతిని వెలిగించి జీవితానికి వెలుగుని చూపడం కోసం ఒక కొవ్వొత్తి లాగా తాను కరిగిపోతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగుని నింపేటటువంటి గొప్పదైన ఉపాధ్యాయ దినోత్సవం అని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ సూర్య పేర్కొన్నారు.శనివారం భాష్యం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ తమ ఉపాధ్యాయులను పాదపూజ చేసి సత్కరించుకోవడం జరిగింది. ఈ దినోత్సవాన్ని ఉద్దేశించి భాష్యం విద్యా సంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ సూర్య, జడ్.సి ఓ శిరీష, హెచ్ఎం జ్యోతి దేవి మరియుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాహనం గుద్దటం తో పైపు పగలటంతో నీటి సరఫరా నిలిచిపోవడం మరమ్మత్తులు



**కృత్తివెన్ను సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మెయిన్ పైపు ఆర్చివద్ద గుర్తుతెలియని వాహనం గుద్దటం తో పైపు పగలటంతో మూడు రోజులనుండి నీటి సరఫరా నిలిచిపోవడంతో మండల నాయకులు శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కి తెలియపరచటం జరిగింది వెంటనే అధికారులతో సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి ఈరోజు పైపులైన్ బాగుచేసి ప్రజలకు నీటిని యదావిధిగా అందించట జరిగింది .టిడీపీ మండల పార్టీ అధ్యక్షులునాగిడి చెన్నకేశవ రావు,టిడీపీ పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య,కాంట్రాక్టర్ చంటి బొమ్మిడి వెంకన్న,మరియు సిబ్బంది దగ్గరవుండి వారి పర్యవేక్షణలో పనులు జరిపించారు.

# కొవ్వూరు నారాయణ స్కూల్ నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన

### పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు

**పోలవరం మీ వార్త సెప్టెంబర్** 3 కొవ్వూరు మూడు డాబాల వీధిలోని నారాయణ స్కూల్ నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాంబాబు తెలియజేశారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ ఐ బి.సురేష్ మాట్లాడుతూ భారత రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి యొక్క గొప్పతనం గురించి వివరించారు సర్వేపల్లి రాధాకృష్ణ గారి యొక్క గొప్ప తనశీ గురించి వివరించారు రాష్ట్రపతిగా ఎదిగినా కూడా నేను ఉపాధ్యాయుని గానే ఎంతో సంతృప్తి చెందాను అన్న ఆయన మాటలను బట్టి ఉపాధ్యాయులు వృత్తికి ఉన్నటువంటి గౌరవాన్ని మనం అర్థం చేసుకొని ఉపాధ్యాయునికి విలువ ఇవ్వడం ద్వారా మనం విలువను పెంచుకొని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా మీరు ఎదగడమే ఉపాధ్యాయ సమాజానికి మనము ఇచ్చే గొప్ప గౌరవం అని ఆయన తెలియజేశారు. మరియు మరొక అతిథిగా విచ్చేసిన ప్రైమరీ కో ఆర్డినేటర్ సాహిత్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు యొక్క ఔన్నత్యాన్ని త్యాగనిరతిని అర్థం



చేసుకుని వారికి సహకరిస్తూ మీ భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించుకోవాలనితెలియజేశారు మరియు ప్రీ ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ రాణి ప్రదీపిక మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని వారి యొక్క అడుగుజాడల్లో నడుస్తూ దేశానికి సేవలందించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయుల వేషధారణలో వారిని అనుకరిస్తూ అలరించారు. అనంతరం తమకు సేవలు అందిస్తున్న ఉపాధ్యాయుల సన్మానిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విజయవంతంగా కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ గోదావరి డిజిఎమ్ రామిరెడ్డి హై స్కూల్ కోఆర్డినేటర్ బి కిరణ్ కుమార్ హై స్కూల్ అకడమిక్ డీన్ కనక దుర్గా హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రోజా, శివ కుమారి ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రీ ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ సుధా ఏవో రాజేష్ పి ఈ టి శ్రీను మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పోలవరం మీ వార్త సెప్టెంబర్** 5పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు జూరెడ్డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో గురువుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు రాజరాజేశ్వరి, స్వర్ణలత,బాలాజీ, అనిల్ రాజు, శ్రీనివాస్,సుభాషిని,నిర్మల, మహబూబ్,ఆదిశేషుడు, జయకుమారి, నవీన్



కుమార్, సుధాకర్,శుభాకర్,జ్యోతిలక్ష్మి, లత కుమారి, రాజు,మధు కిషోర్,మాధవి, కొండయ్య,దుర్గ ప్రసాద్,పుల్లారెడ్డి, పోచారత్నం, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే:

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 5:(మీ వార్త ప్రతినిధి)** చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ ప్రసాద్ బాబు అధ్యక్షతన కల్చరల్ కమిటీ, కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముందుగా మన గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.మన భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకుంటాం అని గొప్ప విద్యావేత్త, తత్వవేత్త మరియు మన దేశానికి రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టినరోజు జ్ఞాపకార్థంగా మనం ఈ రోజును గురువుల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. కళాశాల వైస్




ప్రిన్సిపల్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరాలు నేర్పడం దగ్గరి నుండి, ప్రపంచాన్ని అర్థం చేసుకునే జ్ఞానాన్ని మనకు నేర్పించేది గురువులే అన్నారు. కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకాల్లోని చదువే కాకుండా, మనలో మంచి క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తూ ఉత్తమ పౌరులుగా మనల్ని ఉపాధ్యాయులే తీర్చి దిద్దుతారు అన్నారు. స్టాఫ్ క్లబ్ కోఆర్డినేటర్ డా.జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన జీవితాల్లో విద్యా అనే వెలుగును నింపి మన లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేసే వ్యక్తి ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ సిహెచ్. రమాదేవి, వి.హనుమంతరావు, డా. సిహెచ్ బదరి నారాయణ, ఎం. శ్రీనివాస రావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఒకేరోజు రూ. 3.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు : సెప్టెంబర్ 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పాలకొల్లు పట్టణంలో రూ 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. మంచినీటి సరఫరా పైప్లైన్ నిర్మాణ పనులకు సంబంధించి 1. కోటి 20 లక్షలతో 30 వ వార్డు, 10 వార్డు, 9 వార్డు, 1 వార్డు ల్లో శంకుస్థాపనలు చేశారు. కోటి రూపాయలతో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన భవనానికి శంకుస్థాపన చేశారు. రూ 50 లక్షలతో మున్సిపల్ కార్యాలయంలో పాత శిథిల భవన స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి, పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో రూ 6.20 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ 40 లక్షలతో మంచినీటి సరఫరా వాటర్ వర్క్స్ లో , మరో 60 లక్షలతో బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు







వద్ద బ్యూటిఫిబ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు . ఆయా వార్డుల్లో మంత్రి నిమ్మలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతిలిచ్చి పూల వర్షం కురిపించారు. కొందరు కృతజ్ఞతగా సాలు వాలు కప్పి సత్కరించి కూరగాయలకు అందజేశారు. మంత్రి నిమ్మల కూటమి శ్రేణులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలకు మోటర్ సైకిల్ పై పర్యటించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సెయింట్ విన్సెంట్ పల్లోటిపాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెడన సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** పల్లోటిస్కూలులో ఆదర్శవంతమైన మైన రీతిలో కొనియాడబడిన గురుపూజా దినోత్సవం స్థానిక పెడన పట్టణ పరిధిలోగల సెయింట్ విన్సెంట్ పల్లోటిపాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కరస్పాండెంట్ ఫాథర్ బాలశౌరీ గారు,ప్రిన్సిపల్ ఫాథర్ జాల యాకోబు గారు,వైస్ ప్రిన్సిపల్,యస్. జి.యస్,డీన్స్ తో కలసి భారత రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమంను ప్రారంభించినారు.విద్యార్థినీ-విద్యార్థులు భారతీయ సంస్కృతి-సాంప్రదాయ నృత్యం,పలువిధమైన నృత్యాలతో'కథానికలు,ప్రసంగములతో ప్రతిఒక్కరినీ అలరింపజేసినారు.ఫాథర్ బాలశౌరీ గారు తమ అమూల్యమైన సందేశం ద్వారా విద్యార్థినీ-విద్యార్థులను తల్లిదండ్రులు,గురువుల ద్వారా మాత్రమే కాక తమంతట తామే నేర్చుకున్న జ్ఞానసంపత్తితో ఉన్నత స్థానంలో నిలుస్తారని చైతన్యపరచినారు;తదుపరి ఫాథర్ జాల యాకోబు గారు కార్యక్రమాలను ఘనముగా నిర్వహించుటలో కృషిచేసిన ఉపాద్యాయినీ-ఉపాద్యాయులకు, పాఠశాల పరిశుభ్రతలో తమదైన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిన భోదనేతర సిబ్బందికి ధన్యవాదములు తెలియజేసినారు.అటువలె ఈ విద్యాసంవత్సరం ఎ.పి.పి.యస్. ఎ.లో ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి సత్కరించినారు.'జై పల్లోటి 'జయహో భారత్




# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక సింధూర కుంకుమ అర్చన మరియు రుద్రాక్ష అర్చన



**ఘంటసాల సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** స్థాపన దివాస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలో ధర్మ ప్రసార విభాగం ఆధ్వర్యంలో సామూహిక సింధూర కుంకుమ అర్చన మరియు రుద్రాక్ష అర్చన కార్యక్రమాలు జరిగినవి ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రబారి శ్రీ పివీఎస్ నాయుడు , చల్లపల్లి ప్రకండ అధ్యక్షులు శ్రీ కమ్మెల సుబ్రహ్మణ్యం గారు. ఘంటసాల ప్రకండ ధర్మ రక్షక్ శ్రీ కే సుధాకర్ రావు గారు, జిల్లా మాతృ శక్తి సంయోజక సాయి లత గారు జిల్లా శ్రీ అంబటి వసుంధర గారు, బిజెపి నాయకులు హిందూ బంధువులు ఘంటసాల ప్రకండ అధ్యక్షులు కుంభకోటయ్య గారు గ్రామస్తులు 50 మంది మాతృమూర్తులు పాల్గొని కుంకుమార్చన మరియు రుద్రాక్ష అర్చన భక్తిశ్రద్ధలతో చేయడం జరిగింది. శ్రీ పీవీఎస్ నాయుడు గారు స్థాపన దివాస్ గురించి మరియు విషయం నందు పరిషత్ చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తల యొక్క పాత్ర మొదలైన విషయాలను సమగ్రంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ వరలక్ష్మి దేవత రూపులు మరియు రుద్రాక్షలు పూజా ద్రవ్యములు ఇవ్వడం జరిగింది తధానంతరం భోజన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అరవ నాగేశ్వరరావు పరి ప్రయోజనా ప్రముఖ ధర్మ ప్రసార విభాగం

# ఎత్తిపోతల పథకం నిర్వాసితులకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**అమరావతి, సెప్టెంబర్ 5 (:మీ వార్త ప్రతినిధి ):** చింతలపూడి ఎత్తిపోతల పథకంలోని భూ నిర్వాసితులకు మార్కెట్ రేటుకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కోరారు. శనివారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సీఎంను కలుసుకుని



గతంలో బీడు భూములతో సమానంగా ఆయిల్ ఫామ్ తోటలకు అదే ధరను లెక్కించడంతో కొంతమంది రైతులు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చిందని సీఎంకు వివరించారు. ప్రస్తుత మార్కెట్ రేటు కు అనుగుణంగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించి, త్వరితగతిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతు సోదరులకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే రోషన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సీఎంకు సమర్పించారు.

# బందరు డీఎస్పీని కలిసిన అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు

**మచిలీపట్నం సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** బందరు డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఆవుల శ్రీనివాసరావు గారిని అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల హక్కుల పరిరక్షణ, మానవ హక్కులపై అవగాహన కల్పించడం, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి



పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మానవ హక్కుల పరిరక్షణలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ పడవల మోహన్ త్రినాథ్, కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ వెంబడి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి లక్ష్మీపురం గ్రామంలో సింధూరార్చన, రుద్రాక్షార్చన మరియు కుంకుమార్చన



**చల్లపల్లి సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** ఈ రోజు విశ్వ హిందూ పరిషత్ స్థాపన దినోత్సవం సందర్భంగా, దుర్గావాహిని, మాతృశక్తి మరియు ధర్మ ప్రచార--ప్రసార విభాగాల ఆధ్వర్యంలో ఘంటసాల మండలం చిత్తూర్పు గ్రామం, చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో సింధూరార్చన, రుద్రాక్షార్చన మరియు కుంకుమార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ఆయోజకులకు హృదయపూర్వక అభినందనలు. అలాగే, భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి భక్తునికి, కార్యకర్తకు, మాతృశక్తికి, దుర్గావాహిని సభ్యులకు మరియు ధర్మాభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు.మీ అందరి సమిష్టి భాగస్వామ్యం, భక్తి మరియు అంకితభావమే ఈ కార్యక్రమాలను ఘన విజయంగా నిలిపింది. విశ్వ హిందూ పరిషత్ స్థాపన దినోత్సవ స్ఫూర్తితో ధర్మచైతన్యం, హిందూ ఐక్యత మరియు సామాజిక సమరసత మరింత బలపడాలనిఆకాంక్షిస్తున్నాను.ధర్మో రక్షతి రక్షితః డా. బురగడ్డ శ్రీనాథ్ అధ్యక్షులు, విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# శ్రీ అద్దేపల్లి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పాలకొల్లు సెప్టెంబర్ 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ కళాశాల, పాలకొల్లు నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ, "గురువు కేవలం విద్యను బోధించే వ్యక్తి మాత్రమే కాదని,విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే మార్గదర్శకులు" అని అన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త మరియు ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మరియు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, హెలెన్ కెల్లర్, ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద, డా సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని




ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో గురువుల కృషి ఎనలేనిదని అన్నారు. విద్యార్థులు తమ గురువుల సూచనలు, సలహాలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థుల విజయమే ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తి అని పేర్కొన్నారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతాభావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తమకు మార్గనిర్దేశం చేసిన గురువులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని సూచించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాలను, అధ్యాపకులకు గేమ్స్ నిర్వహించారు. ఉపాధ్యాయులను సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు వేడుకలకు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాబూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, జె కె సి కోఆర్డినేటర్ కె శామ్యూల్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డా ఎమ్ రామకృష్ణ, స్టూడెంట్ కౌన్సిల్ మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా వి డి వి విజయలక్ష్మి, అధ్యాపకులు ఆర్ షణ్ముఖరావు,పి సునీల్ కుమార్,జి డి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, డి మన్మధ రావు, వంశీ సుబ్బరాయన్ , రవికుమార్, రమేష్ కుమార్, పార్థసారథి, శిరీష, హెప్సిబా రాణి, స్వర్ణలత,బి ఆశా జ్యోతి, రోహిత్ కుమార్, మాధురి, ఎమ్. శిరీష, దివ్య, శారీరక విద్యా సంచాలకులు దుర్గారావు, లైబ్రేరియన్ రమేష్ తదితరులను విద్యార్థులు ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు.
ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో , ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి

**గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో ముందస్తు అనుమతి తప్పనిసరి**

**పోలవరం డీఎస్పీ కె జయకృష్ణ**

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 5** వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని, ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది లేదా శబ్ద కాలుష్యం కలగకుండా ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ కడలి జయకృష్ణ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. కృష్ణకుమార్, ఎస్ఐ పి. అప్పారావు సూచించారు.
పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేయనున్న ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ అధికారులు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.ఎస్ఐ పి. అప్పారావు మాట్లాడుతూ
గణేష్ మండపాలు ఏర్పాటు కు ఉత్సవ కమిటీ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనే అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.
మండపాల అనుమతుల కోసం పోలీస్ స్టేషన్‌లో నేరుగా దరఖాస్తు చేయడం కుదరదని ఉత్సవ కమిటీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే మండపం అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం మాత్రమే అనుమతి పొందినట్లుగా భావించరాదని అప్రూవ్డ్ స్టేటస్ వచ్చిన తరువాత మాత్రమే మండపం ఏర్పాటు చేయాలని సూచించారు..
ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.
మండపాలను రహదారి రాకపోకలకు, ప్రజలకు మరియు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని,మండపాల వద్ద అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీజేలను వినియోగించరాదని, లౌడ్‌స్పీకర్లను సంబంధిత నిబంధనలు మరియు అనుమతులకు లోబడి ఉదయం 06.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే వినియోగించాలని,
మండపాల వద్ద భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు,వాహనాలకు పార్కింగ్ చేయాలని,విగ్రహాల భద్రత కోసం ఉత్సవ కమిటీ సభ్యులు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని,
వినాయక విగ్రహ నిమజ్జనం తేదీ, సమయం మరియు రూట్ వివరాలను ముందుగానే పోలీసు అధికారులకు తెలియజేసి, పోలీసుల సూచనలను పాటించాలని,
విద్యుత్ అలంకరణలు, వైరింగ్ మరియు ఇతర విద్యుత్ పరికరాల విషయంలో తగిన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలి. అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని,
గణేష్ మండపాల వద్ద లేదా ఊరేగింపుల సమయంలో బాణసంచా వినియోగించరాదని
అశ్లీల/అసభ్యకర నృత్యాలు, కార్యక్రమాలు



నిర్వహించరాదని సూచించారు.
అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, అనుమతి షరతులను ఉల్లంఘించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, అధిక శబ్ద కాలుష్యానికి పాల్పడటం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.
వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో, ప్రశాంతంగా, సురక్షితంగా మరియు పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రజలు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు..

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయినిగా అనురాధ

**సామర్లకోట సెప్టెంబర్ 5న్యూస్ (మీ వార్త పతినిధి)** సామర్లకోట మండలం వేట్లపాలెం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్న పి అనురాధకు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయినీ అవార్డు లభించింది.ఈ మేరకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ జిల్లా విద్యాశాఖ అధికారిపి రమేష్ ఎమ్మెల్సీ కర్రి చేతులు మీదుగా అనురాధ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయిని గా అవార్డు అందుకున్నారు.కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో టీచర్స్ డే సెలబ్రేషన్ లో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు బహుకరించారు సామర్లకోట మండలం వేట్లపాలెం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అనురాధ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1996 లో డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొంది పి ఈ టి మరియు పిడి గా పలుచోట్ల పనిచేశారుఅనంతరం 2013లో పదోన్నతుపై వికేరాయపురం హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించారు ఆ సమయంలో నాడు నేడు లో భాగంగా హైస్కూల్ను అభివృద్ధి చేశారు అదేవిధంగా పదవ తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే విధంగా కృషి చేసి ట్రిబుల్ ఐటి లో ఎక్కువ సీట్లు వచ్చేలా కృషి చేశారు అనంతరం 2021లో వేట్లపాలెం జిల్లా పరిషత్ కొండపల్లి గంగన్న మెమోరియల్ హై స్కూల్ నందు హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించి రెండో విడత నాడు నేడు పనులు నిర్వహించి వేట్లపాలెం హై స్కూల్ ను అభివృద్ధి చేశారు అదేవిధంగా వేట్లపాలెం హైస్కూల్లో




అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉండేవిధంగా కృషి చేయడంతో పాటుగా పదవ తరగతిలో మండల స్థాయిలో పలుసార్లు విద్యార్థులు పదో తరగతిలో ఫలితాలు సాధించడం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించడంలో తన వంతు కృషి చేశారు మరియు అధిక శాతం అత్యధిక మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయ్యేవిధంగా కృషి చేశారు పదో తరగతి మిగతా తరగతులలో అత్యధిక మార్కులు సాధించే సాధించిన విద్యార్థులకు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు సహకారంతో క్యాష్ అవార్డులు అందజేశారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన అనురరాధ ను మండల విద్యాశాఖ అధికారి ఎన్ లక్ష్మీ తులసి పి పుల్లయ్య వేట్లపాలెం గ్రామ టిడిపి నాయకులు గుమ్మల్ల రామకృష్ణ గోలి శ్రీరామ్ చిన్ని,విద్య కమిటీ చైర్మన్ నాగశివవేట్లపాలెంహైస్కూల్ వేట్లపాలెం కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టాటా ఎఐఎ ఆధ్వర్యంలో

**జంగారెడ్డిగూడెం గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 5: (మీ వార్త ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ూదీూ మట్టపర్తి సతీష్ గారి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం గర్ల్స్ హైస్కూల్‌లో సుమారు 30 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భీమవరం దీ=ూచీజ౧ దీూవీ గోపి గారు, మరియు సభ్యులు పులకండం శ్రీనివాస్ గారు,ూ వెంకటేశ్వరరావు గారు, నాగపోసు గారు, గౌరీ శంకర్ గారు, ూవఅఱశీతీ ూఱటవ్రాశ్రీఖఅవతీ శ్రావణి గారు తదితరులు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు సతీష్ తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యులకు సన్మానం.

**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆగస్టు 5: (మీ వార్త ప్రతినిధి)** విద్యార్థులకు గురువే ప్రత్యక్ష దైవమని డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా,గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్రావు తెలిపారు.



శనివారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గరుడ పక్షి నగర్ ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులను డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ పేదల ప్రాంతమైన గరుడ పక్షి నగర్ లో విద్యార్థులను సేకరించి పాఠశాలకు రప్పించడంలో ప్రధానోపాధ్యాయులు నాగర్జున ఉపాధ్యాయ సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదలకు విద్యను అందించే లక్ష్యంతో ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బందిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులందరూ గురువులను గౌరవిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఎల్ శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామస్తులు కలిసి చేపడుతున్న కోదండ రాముని ఆలయ పునర్నిర్మాణం



**రౌతులపూడి సెప్టెంబర్ 5 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** శతాబ్దాల చరిత్ర కలిగిన రామాలయం శిథిలావస్థకు చేరడంతో మండలంలోని గిడజాం గ్రామ ప్రజలు రామాలయాన్ని పునర్నిర్మించడానికి సంకల్పించారు.గ్రామం లోని యువకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పెద్దలు, మహిళలు, భక్తులు ఐక్యంగా కలసి ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు . గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి, భక్తి భావాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఆలయ పునర్నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
ఆలయ పునర్నిర్మాణానికి గ్రామంలో అందరూ సహకరిస్తున్నారని కావలసిన ధనం సమకూర్చడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఆలయ కమిటీ తెలియజేసారు. ఈ కార్యక్రమం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ...ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు...



**చిగురుమామిడి సెప్టెంబర్ 05(మీ వార్త విలేకరి):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలందరూ ఉపాధ్యాయులకు శాలువా మరియు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి గురువుల యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క గొప్పతనాన్ని వారి సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని ఆకాంక్షించారు విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు అయినప్పుడు మాత్రమే గురువులకు అసలైన ఆనందం కలుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల. రమ్య. శైలజ. సంధ్య. సుస్మిత. రాధిక. లక్ష్మీ ప్రసన్న. సుజాత. అఖిల. జరీనా బేగం. షాజహాన. ఎలిజబెత్ లక్రా. సోనాలి బార్ల. మాన్సి సమద్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం

**కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

**మచిలీపట్నం సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** బందరు మండలం, గుండుపాలెం పంచాయతీ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బూత్ నంబర్లు 181, 182 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి--సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలు, వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని గోపు సత్యనారాయణ సూచించారు.
“ప్రజల వద్దకే ప్రభుత్వం -- ప్రజలతోనే పార్టీ” అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బందరు మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్, తూమాటి బసవ శంకర్ రావు, వీరమాచినేని నరసింహారావు, వడ్లమూడి వేణు, వడ్లమూడి రాజేష్, తిరుమలశెట్టి ఫరీదు, తిరుమలశెట్టి ప్రసాద్, వేమూరి గణేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుమ్మకోటలో ఘనంగా ‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం.

**టిడిపి అనంతగిరి ప్రధాన కార్యదర్శి భీమరాజు.**

**అనంతగిరి,సెప్టెంబర్ 5 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధిలోని గుమ్మకోట గ్రామంలో శనివారం ‘డోర్ టు డోర్’ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజు ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,మరియు విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్,అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల సాధకబాధకాలను తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు,నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వ ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ఈ



సందర్భంగా నాయకులు ప్రజలకు భరోసా ఇచ్చారు.పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ క్షేత్రస్థాయి పర్యటనలో అనంతగిరి మండలం టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి,పొలిటికల్ ఇంచార్జ్ పూజారి సోములు,మూడు పంచాయతీల టిడిపి యూనియన్ ఇంచార్జ్ బి.సన్యాసి దేవుడు,మరియు గుమ్మకోట పంచాయతీ బూత్ ఇంచార్జ్ సుర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని,కూటమి ప్రభుత్వ పటిష్టతకు కార్యకర్తలే వెన్నుముక అని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు,కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శెట్టిబత్తుల సత్యనారాయణ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**అల్లవరం, సెప్టెంబర్ 5 ( మీ వార్త విలేఖరి ):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అమలాపురంలోని కలెక్టరేట్ (గోదావరి భవన్) నందు నిర్వహించిన వేడుకల్లో గోడిలంక గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు శెట్టిబత్తుల సత్యనారాయణ మాస్టారు జిల్లా స్థాయి “ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని” అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. పేదరికంలో జన్మించి అంబేద్కర్ ఆశయాలు ఉనికిపుచ్చుకొని ?చిన్ననాటి నుండి ఎంతో శ్రమించి, ఎన్నో వ్యయప్రయాసలనోర్చి విద్య ద్వారా తన ప్రతిభను నిరూపించుకున్న సత్యనారాయణ మాస్టారు, అత్యంత బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అంకితభావంతో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన వెలుగులు నింపిన ఆయన నిబద్ధతకు, విద్యాసేవకు లభించిన సరైన గుర్తింపు ఈ పురస్కారమని, ఇది గోడిలంక గ్రామానికి ఎంతో గర్వకారణమని గ్రామ





ప్రజలు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.
?ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు మాట్లాడుతూ “సత్యనారాయణ మాస్టారు యువత నాడిని పసిగట్టి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే నిస్వార్థ విద్యావేత్త. అహర్నిశలు శ్రమించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా సమాజానికి సరైన దిశానిర్దేశం చేస్తున్న అభినవ విద్యాధారి ఆయన. ఆయన సేవలు ఉపాధ్యాయ లోకానికే మార్గదర్శకం” అని కొనియాడారు.
?ఉపాధ్యాయ వృత్తికే సార్థకత చేకూర్చిన సత్యనారాయణ మాస్టారికి గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కుటుంబసమేతంగా వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరెంతో మంది జీవితాల్లో జ్ఞానదీపాలు వెలిగించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తు దుస్సాలువతో సత్కరించారు .?ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు
శెట్టిబత్తుల తులసి దుర్గారావు మరియు కుటుంబ సభ్యులు శెట్టిబత్తుల బాలకృష్ణ మూర్తి, రామారావు, నాగేశ్వరరావు, శ్రీరాములు. ప్రకాష్ రావు, ఏసుకొండలు, రాంబాబు మరియు గ్రామ ప్రజలు పోతుల నాగేశర్వారావు, కఠారి చంద్రరావు, వడ్డీ సోమన్న గోసంగి పల్లయ్య మరియు పూర్వ విద్యార్థులు,గుమ్మల్ల శ్రీనివాసరావు,గోసంగి దుర్గాప్రసాద్ తదితరులు.పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులను అత్యంత పగడ్బందీగా పరిష్కరించాలి

**పెద్దాపురంలలో నిర్వహించిన ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాని 52 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**పెద్దాపురం సెప్టెంబర్ 5 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద అందిన అర్జీలను అత్యంత పగడ్బందీగా, ప్రత్యేక దృష్టితో పరిష్కారంచాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన ‘ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు’ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. ట్రైనీ కలెక్టర్ ప్రియ ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత భారత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అత్యంత పకడ్బందీగా పరిష్కరించాలన్నారు.వివిధ శాఖలను నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 52 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, తాగు నీరు, వ్యవసాయం అంశాలపై




వచ్చాయన్నారు. వీటిని అన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలు సంతృప్తి చెందేలా వారి సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ రాజా సూరిబాబు రాజా, పెద్దాపురం ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి. శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.లి

## గురువులకు ఘన సన్మానం.

**ప్రభుత్వ కళాశాలలో 2006--08 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సందడి.**





**అనంతగిరి,సెప్టెంబర్ 5 ( మీ వార్త )** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతగిరి ప్రభుత్వ కళాశాలకు చెందిన 2006-2008 పూర్వ విద్యార్థుల బ్యాచ్ శనివారం తమ గురువులను ఘనంగా సన్మానించారు.కళాశాలను సందర్శించిన పూర్వ విద్యార్థులు..తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రిన్సిపాల్ ప్రమీల మేడం,కెమిస్ట్రీ కవిత మేడం ను కలిసి ‘టీచర్స్ డే’ శుభాకాంక్షలు తెలియజేశారు.
అంతకుముందు,ఉపాధ్యాయులతో కలిసి భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రమీల మేడం,కెమిస్ట్రీ కవిత మేడం ను పూర్వ విద్యార్థులు దుశ్శలువాలతో ఘనంగా సన్మానించి, చిరుకానుకలుగా పెన్నులు,స్వీట్లు అందజేశారు. అనంతరం,ప్రస్తుతం అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కలిసి తాము కళాశాలలో చదువుకునే రోజుల్లో తమ గురువులతో గడిపిన మధుర జ్ఞాపకాలను,అనుభవాలను పంచుకున్నారు.తమకు ఎంతో జ్ఞానాన్ని అందించి, జీవితంలో స్థిరపడేలా చేసిన గురువులను ఈ రోజున కలవడం మరియు సన్మానించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## మల్లవరం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.5.9.2026** తల్లాడ మండలం మల్లవరం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ నందు మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మల్లవరం పాఠశాలలో మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మల్లవరం ప్రాథమిక పాఠశాలను జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన టీచర్లకు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా మల్లవరం పాఠశాలలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ వారి కృషిను కొనియాడారు భవిష్యత్తులో ఇంకా మల్లవరం స్కూల్ అభివృద్ధి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ధారావత్ యశోద శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మేడి సీతారాములు . పునాటి పిచ్చయ్య దుగ్గిదేవర సీతారామయ్య భూక్య అంజయ్య ధరావత్ శ్రీనివాసరావు మేడి బలరాం కుప్పాల నరసింహారావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనకొండ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**కుకునూరు సెప్టెంబర్ 05 (మి వార్తా ప్రతినిధి)** కేజీబీవీ లో టీచర్స్ డే వేడుకలు సంతోషకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి, పెన్నులను బహుమతులుగా అందజేశారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం, జీవితంలో ఉన్నతంగా ఎదగడం, మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవడం గురించి విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. టీచర్స్ డేను డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జరుపుకుంటామని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఆయన గొప్ప ఉపాధ్యాయుడు, పండితుడు మరియు భారత మాజీ రాష్ట్రపతిగా దేశానికి సేవలందించారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కార్యక్రమంలో పాల్గొని, ఉపాధ్యాయుల సూచనలను శ్రద్ధగా విన్నారు. కొంతమంది విద్యార్థులు తమ ఉపాధ్యాయుల్లా బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆనందంగా, విజయవంతంగా ముగిసింది.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన బీజేపీ యువ నేత అరవింద్

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్,** 5 హైదరాబాద్ లో హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని వారి అధికారిక కార్యాలయం లో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కు చెందిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి గనిశెట్టి అరవింద్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేశారు. ఈ భేటీ రెండు తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్ గా మారింది.



# ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్

**కుక్కునూరు సెప్టెంబర్ 05 (మి వార్తా ప్రతినిధి)** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సీనియర్ జిల్లా నాయకురాలు గోదావరి లోయ విప్లవ పోరాట యోధురాలు కామ్రేడ్ గంగసాని సరోజిని (సీతక్క) సంతాప సభ జరిగినది. సీతక్కను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు నెవఎష్ట్రప్తవశ్రీఖ రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సీతక్క తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుదీర్ఘకాలంగా గోదావరి లోయ పోరాటంలో అనేక భూ పోరాట ఉద్యమాలకు నాయకత్వం వహించారు. భూమి భుక్తి పేద ప్రజల బ్రతుకులలో మార్పు కొరకు పెట్టుబడి దారి కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా తను నమ్మిన సిద్ధాంతం రాజకీయాల కొరకు చివరి వరకు నిస్వార్థంగా ఆదర్శంగా పని చేసి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని సీతక్క ఆశయాన్ని లక్ష్యాన్ని



నెరవేర్చాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నాయకురాలు సీతక్క కుమార్తె నెవఎష్ట్రప్తవశ్రీఖ కల్పన, పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి ప్రాంతాలలో వెనుకబడిన ఆదివాసి జీవన విధానం లో మార్పు కొరకు గత 50 సంవత్సరాలు గా భూ స్వాముల మిగులు భూములు పోడు భూములు గ్రామాలలో ఇండ్లు నిర్మాణం కొరకు పోరాడారని ఆదివాసీల మనసులలో గూడు కట్టుకున్న అభిమాన సీతక్కగా చిరస్థాయిగా నిలిచారని సీతక్క ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు గద్దాల ముత్యాలరావు బాచినేని సత్యనారాయణ కట్టం వీరస్వామి పార్టీ డివిజన్ కార్యదర్శి కట్టం ముత్యాలరావు జూశీఖజిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని పార్టీ మండల కార్యదర్శి కంగాల కల్లయ్య మాట్లాడారు .

# ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు...
# పలువురు నుండి అక్రమ మద్యం బాటిల్ స్వాధీనం

**చింతలపూడి, సెప్టెంబర్ 5 ( మీ వార్త ప్రతినిధి ):** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు శ్రీమతి బి శ్రీలత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), ఏలూరు కె వి ఎన్ ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్మరియు ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా ఏ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం వడ్డెరగూడెం గ్రామంలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా తాళ్లూరి వెంకటేష్ అను వ్యక్తి వద్ద నుండి (06) డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు స్వాధీనం చేసి, ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసారు. కామవరపుకోట మండలం మరియు చింతలపూడి మండలం లోని పాత సారా కేసులలో ముద్దాయిలు అయిన సాలెం మరియమ్మ , అలగాని సుబ్బలక్ష్మి , మరియు వడిత్య కోటేశ్వరావు అను ముగ్గురును 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తాహసిల్దార్



కామవారపుకోట మరియు చింతలపూడి వారి ఎదురు హాజరుపరచగా తాహసిల్దార్ వారి ముగ్గురిని సత్ప్రవర్తనతో మెలగవలెనని బైండోవర్ బాండ్ విధించారు. శనివారం చింతలపూడి మండలం లో గల పలు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరపాలని తగు సూచనలు జారీ చేశారు . ఈ కార్యక్రమాలలో



చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ ఐ అబ్దుల్ ఖలీల్ , జె జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు

# మోడీ క్రికెట్ లీగ్ ఫైనల్ లో రామ్ చరణ్ లెవెన్ ఘన విజయం

### ట్రోఫీ అందజేసిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 5** అమలాపురం పట్టణంలోని బాలయోగి స్టేడియంలో నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మోడీ క్రికెట్ లీగ్ (వీజూ) ఫైనల్ మ్యాచ్ శనివారం ఉత్కంఠభరితంగా సాగింది. రామ్ చరణ్ లెవెన్, బీసీసీఏ డ్రాగన్స్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో రామ్ చరణ్ లెవెన్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించింది. అనంతరం నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కంచిపల్లి అబ్బులు, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లా చిట్టిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, ది ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెరుకూరి సాయిరాం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫైనల్‌లో విజేతగా నిలిచిన రామ్ చరణ్ లెవెన్ జట్టుకు విజేత ట్రోఫీతో పాటు రూ.50 వేల నగదు బహుమతి చెక్కును అందజేశారు. రన్నరప్‌గా




నిలిచిన బీసీసీఏ డ్రాగన్స్ జట్టుకు రన్నరప్ ట్రోఫీతో పాటు రూ.25 వేల నగదు బహుమతి చెక్కును అందించారు. అలాగే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ విజేతలకు ప్రత్యేక ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మోడీ క్రికెట్ లీగ్ వంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.




నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీజూను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులోనూ యువతను ప్రోత్సహించే మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, ఇరు జట్ల ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. విజేతగా నిలిచిన రామ్ చరణ్ లెవెన్ ఆటగాళ్లను నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి డీవీఎస్ రాజు, బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొండేటి జయలక్ష్మి, సీనియర్ నాయకులు గోకరకొండ గంగన్న స్వామి, యనమదల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎటపాక మండల కమిటీ నిర్మాణ సమావేశం. నందిగామ

**ఎటపాక, సెప్టెంబర్ 5:** మీ వార్త విలేఖరి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ జాతీయ పొలిట్బ్యూరో సభ్యులు ముమ్మడివరపు చిన్నసుబ్బారావు మాదిగ సారథ్యంలో.ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ ఉమ్మడి అల్లూరిసీతరమరాజు జిల్లా ఇంచార్జ్ మొర్త బుజ్జిబాబు మాదిగ . ఆధ్వర్యంలో ఎటపాక మండలం నందిగామ గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాదిగ జాతికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, మాదిగల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గా కొత్తపల్లి నితిన్ మాదిగను.ఎంఆర్పీఎస్ ఎటపాక మండల అధ్యక్షునిగ కంచర్ల వీరేంద్ర మాదిగను . మండల అధికార ప్రతినిధి గ మోదుగు ముత్యాలు మాదిగను ,ఎంఎస్పీ మండల అధ్యక్షుని గ అనపర్తి రామకృష్ణ మాదిగను ,అధికార ప్రతినిధి గ మోదుగు శివరామకృష్ణ మాదిగ ను ,నియమించడం జరిగింది .

ఈ సమావేశంలో, ఉమ్మడి అల్లూరి ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్నబాబు, ఉమ్మడి అల్లూరి జిల్లా ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు బింగి విష్ణు మూర్తి, ఎంఆర్పీఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు తుంగ కుమార్ ,ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు ములకలపల్లి సరోజినీ, మరియు నందిగామ ఎంఆర్పీఎస్ కమిటీసభ్యులు,మండలఎంఆర్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఖరగ్ పూర్ -అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ అలైన్మెంట్ చింతలపూడి మీదుగా మార్చాలి

చింతలపూడి

**సెప్టెంబర్ 5(మీ వార్త ప్రతి నిధి )** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ పశ్చిమ బెంగాల్లోని ఖరగ్ పూర్ నుండి - అమరావతి కి అనుసంధానం చేసే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి మీదుగా అలైన్మెంట్ మార్చవలసిందిగా రోషన్ కుమార్ కోరారు .శనివారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలిసిన



అనంతరం ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతము నాలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసే ఈ హైవే కారిడార్ ఏలూరు జిల్లాలో 111 కిలోమీటర్లు మేర విస్తరించనున్నది. చింతలపూడి ప్రాంతంలో కోల్ గ్యాస్ వెలికితీత పనులు ప్రారంభం అయితే అందుకు సంబంధించిన యంత్ర పరికరాలు, సరుకు రవాణా భవిష్యత్తు అవసరాలకు ఈ ప్రాంతానికి మరో హైవే అవసరమున్నది. ఏర్పడనుంది. ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేని రహదారి అలైన్మెంట్ చింతలపూడి మీదుగా వెళ్ళునట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ విషయమై స్పందించిన ముఖ్యమంత్రి వర్యులు , కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలియజేశారు.

# పోడు భూముల పేరిట అడవుల నరికివేత




**కుక్కునూరు సెప్టెంబర్ 05 (మి వార్తా ప్రతినిధి)** సీతారాం నగరంలో యథేచ్ఛగా చెట్ల తొలగింపు.. ఫారెస్ట్ అధికారుల తీరుపై విమర్శలు మండలంలోని సీతారాం నగర్ పరిసరాల్లో పోడు భూముల పేరిట అడవులను నరికివేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవులను సంరక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై తగిన స్థాయిలో స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అడవుల్లోని చెట్లను తొలగించి భూములను సాగుకు అనుకూలంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అటవీ విస్తీర్ణం తగ్గడంతో పాటు వన్యప్రాణులకు ఆవాసాలు దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోడు సాగు పేరుతో అటవీ భూముల్లో అక్రమంగా చెట్ల నరికివేత జరుగుతుందా? నిబంధనలకు అనుగుణంగా భూములు ఉన్నాయా? అనే అంశాలపై అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సీతారాం నగరం పరిసరాల్లో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి అటవీ సంపదను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, అక్రమంగా చెట్లను నరికివేస్తున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కళ్యాణ వెంకటేశ్వర స్వామికి వెన్నతో ప్రత్యేక అలంకరణ...



**పెంటపాడు సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం పడమర విప్పర్రు కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దేహం నుంచి చెమట కారే ప్రత్యేకత ఉండ కారణంగా స్వామివారిని వెన్నతో అలంకరించి వివిధ రకాల డ్రైఫ్రూట్స్ ను ఆభరణాలుగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బోనం వీరయ్య, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం నక్షత్ర హారతి కన్నుల పండుగ చేశారు. ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక ప్రసాదం అందించి స్వామివారి అనుగ్రహం ప్రసాదించారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామివారికి అలంకరించిన వెన్నను భక్తులకు ఆదివారం ప్రసాదంగా వితరణ చేయనున్నట్టు ఆలయ నిర్వహకులు బోణం వీరయ్య తెలియజేశారు.కృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం రాత్రి జరిగిన వేడుకలలో చిన్నారుల కోలాహల సందడి మధ్య ఉట్టి కొట్టే పోటీని నిర్వహించారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# గురువుల సేవలు చిరస్మరణీయం

**గురువేజ్ఞానానికిమార్గదర్శిలి గురువు చూపిన మార్గమే విద్యార్థి భవిష్యత్తుకు బాట ...**

**ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, కలెక్టర్ నాగరాణి**



**భీమవరం ; సెప్టెంబర్ 5 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** విద్యతో విజ్ఞానాన్ని విలువలతో వ్యక్తిత్వాన్ని అందించి దేశానికి సమాజానికి భావి పౌరులను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులదే అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ శనివారం భీమవరం ఆనంద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులేనని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదన్నారు. తాను సాధించిన ప్రతి విజయానికి తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు, మార్గ దర్శకత్వం ఎంతో ముఖ్యమని, విద్య నేర్పిన గురువులను కన్న తల్లిదండ్రులను, సమాజాన్ని ఎన్నడు విస్మరించకూడదని హితవు పలికారు.
విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి లక్ష్య సాధన వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.
విద్యార్థులు గురువులను గౌరవిస్తూ వారు చూపిన మార్గంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం వంటి నైపుణ్యాలు అవసరమని అన్నారు.
ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని కోరారు.
కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, సమాజాన్ని, చివరకు దేశ భవిష్యత్తును మార్చగలరు అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, గురువుల పట్ల గౌరవభావాన్ని విద్యార్థులు ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.
విద్యార్థుల విజయమే ఉపాధ్యాయుల నిజమైన విజయం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, సామాజిక స్పృహ వంటి లక్షణాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పునాది వేస్తే, ఆ విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎప్పటికీ ప్రత్యేక గౌరవం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ కమిషన్ పీతల సుజాత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేది గురువులేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కాన్వెంట్ చదువులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడమైనదని అన్నారు.
అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువుల గొప్పతనం, విద్య ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి, దేశభక్తి తదితర అంశాలను ప్రతిబింబించేలా విద్యార్థులు నృత్యాలు, పాటలు ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 65 మంది ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి పివిఎన్ అనిల్ కుమార్, సమగ్ర శిక్ష అధికారి శ్యాంసుందర్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గురువులుపిల్లలకుసమాజానికి జ్ఞానాన్ని, విలువలను అందించే మార్గదర్శకులు

**సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ రావు**





**కోరుకొండ సెప్టెంబర్ 5 (మీ వార్తప్రతినిధి )** గురువులుపిల్లలకు,సమాజానికి జ్ఞానాన్ని, విలువలను అందించే మార్గదర్శకులుగా ఉంటారని,ఉపాధ్యాయుల సేవలుమరువలేనివని,కోరుకొండసరస్వతివిద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ రావు పేర్కొన్నారు. శనివారం సరస్వతి విద్యానికేతన్ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్నిఆయనఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. తొలితగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలనచేసిపూలమాలలు వేసిఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలువేస్తున్నఉపాధ్యాయులసేవలనుఈసందర్భంగాకొనియాడారు.గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలోఎంతోగొప్పసంప్రదాయమనిఅన్నారు.గురువుల గొప్పతనాన్ని వివరిస్తూపలువురువక్తలుప్రసంగాలు చేశారు.విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత కీలకమైన పాత్ర పోషించేది గురువులేననిఅన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి ఆలోచనా విధానం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతోగొప్పదనితెలిపారు.పుస్తక జ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, మానవతా విలువలు, దేశభక్తి వంటి అంశాలను విద్యార్థులకు బోధించాల్సిన అవసరంఉందన్నారు.గురువులు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి మాత్రమే కాదని, విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శి అని పేర్కొన్నారు.రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ అనుబంధాన్నిగుర్తుచేసుకుంటూమాట్లాడారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అనంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషిచేస్తున్నఉపాధ్యాయులను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా దుస్సాలువాలతో, పూలమాలలు వేసి జ్ఞాపకను అందిస్తూ ఘనంగాసత్కరించారు.నైతిక విలువలను అందించేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుపెద్దింటి రంగ ప్రసాద్,సింగరాజు వెంకటేశ్వరరావు, జీవీఎస్ రవీంద్ర,పెనకటి శివాజీ,
కాలేజి ప్రిన్సిపాల్ ఎం మురళీ కృష్ణ,స్కూల్ ప్రిన్సిపాల్ పి.నరేష్, ఏఓబి
భవాని, సుమారు 150 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఆదివాసీ యువతికి ఎంబీబీఎస్ సీటు

**కృష్ణవరం గ్రామానికి చెందిన కాక వర్షిణి ప్రియ నీట్‌లో ఉత్తమ ర్యాంక్**

**తొలి రౌండ్ కౌన్సెలింగ్‌లో ఉచిత సీటు**



**ఎటపాక, సెప్టెంబర్ 5మీ వార్త ప్రతినిధి :** ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఆదివాసీ యువతి ప్రతిభకు అరుదైన గుర్తింపు లభించింది. ఎటపాక మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన కాక వర్షిణి ప్రియ జాతీయ స్థాయిలో వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రతిభను చాటుకుంది. తొలి రౌండ్ కౌన్సెలింగ్‌లో గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించి ఏజెన్సీ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. కృష్ణవరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు కాక రాజు, పూజిత కుమార్తె వర్షిణి ప్రియ. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న ఆమె లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదువుతూ నీట్ పరీక్షకు సిద్ధమైంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పాటు స్వీయ కృషి, క్రమశిక్షణతో చదువును కొనసాగించి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వసతులు, అవకాశాలు పరిమితంగా ఉన్నప్పటికీ పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని వర్షిణి ప్రియ విజయం నిరూపించింది.వైద్య విద్యలో అడుగుపెట్టాలనే తన లక్ష్యానికి తొలి అడుగు పడటంతో కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తమ కుమార్తె కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు కాక రాజు, పూజిత దంపతులు హర్షం వ్యక్తం చేశారు. కుమార్తె పట్టుదల, కృషి ఫలించడంతో తమ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. వర్షిణి ప్రియకు ఎంబీబీఎస్ సీటు లభించిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు. ఏజెన్సీ ప్రాంత యువతకు వర్షిణి ప్రియ విజయం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నతంగా రాణించి పేదలు, గిరిజనులకు సేవలందించే మంచి వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు.

## తప్పుడు మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన పంచాయతీ కార్యదర్శిపై విచారణ...

**తక్షణ చర్యలకు ప్రజాప్రతినిధుల డిమాండ్...**

**ఇందుర్తి జీపిలో విచారణ చేపట్టిన కరీంనగర్ డిఎల్ పిఓ....**



**చిగురుమామిడి సెప్టెంబర్ 05 (మీ వార్త విలేకరి):** తప్పుడు మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపి,తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇందుర్తి ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్,పలువురు వార్డు సభ్యులు తిరుపతి, ˊణ్,అనిల్,లావణ్య,విజయలు ఆగస్టు 24న కరీంనగర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ డిఎల్ పి ఓ హరికిషన్,చిగురుమామిడి ఎంపీవో కిరణ్ కుమార్ లు ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రాథమిక విచారణ చేపట్టారు. ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ జహాబీ (భర్త షేక్ షర్ఫుద్దీన్) అనే మహిళ 02-09-2025న మరణించారు.అయితే సదరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమె 02-06-2026న మరణించినట్లుగా తప్పుడు వివరాలతో మరణ ధృవీకరణ పత్రాన్ని జారీ చేశారని ఫిర్యాదులో ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విధుల దుర్వినియోగానికి పాల్పడి ఇలాంటి తప్పుడు పత్రాలు ఇవ్వడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఉపసర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని,గ్రామంలో ఇలాంటి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇంకేమైనా జారీ చేశారా,అనే కోణంలో కూడా విచారణ జరపాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

## పోలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఓటర్ల జాబితా ఆమోదం పై గ్రామ సభ



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 5,** పోలవరం మండలం గ్రామ పంచాయతీ నందు శనివారం పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ఓటర్లుగా గుర్తించిన జాబితాల ఆమోదం కొరకు ఈ ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో సభను నిర్వహించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూపొందించ ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాల ఓటర్ల జాబితాను గ్రామ సభనందు వెల్లడించారు. ఈ జాబితాలో పేర్లు నమోదు కాని వారు, లేదా అభ్యంతరాలు ఉన్నవారు ఉంటే తక్షణమే గ్రామ పంచాయతీ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటరు జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొణతల ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ పట్నాల నారాయణరావు కొణతల దొరయ్య సచివాలయం సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక



**పెంటపాడు, సెప్టెంబర్ 5 (మీ వార్త ప్రతినిధి)** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పెంటపాడు ఎస్ టీ వి ఎన్ హిందూ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మైలవరపు రవికిరణ్, కొడమంచిలి ఆశీర్వాదరావు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటైన తర్వాత తొలి కార్యక్రమంగా గురుపూజోత్సవం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయునిగా పనిచేసి ప్రస్తుతం ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న కుదుళ్ల నారాయణరావును సత్కరించడం గర్వంగా ఉందన్నారు.ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు మొదటి గురువులని, తర్వాత స్థానం ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వద్ద కంటే పాఠశాల విద్యాభ్యాసంలోనే విద్యార్థులు ఎక్కువ సమయం గడుపుతారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎస్టీవీఎం హైస్కూల్లో చదివిన ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత పాఠశాల పరిస్థితి బాధాకరంగా ఉందని, పాఠశాల పూర్వ వైభవానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాసాని వెంకటరత్నం, ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ మొహిద్దీన్, సురగాల రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు భాసింశెట్టి బాల బాలాజీ, సహాయ కార్యదర్శులు మాడెం సతీష్, చిట్రోజు దుర్గా వెంకటకృష్ణ, అడ్డగర్ల చిన్న, కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, చిన్నిమిల్లి నాని, ఉపాధ్యాయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.